www.siddipetpower.com
# సిద్దిపేట పవర్
తెలుగు దినపత్రిక
SIDDIPET POWER TELUGU DAILY

## వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

రుద్రమదేవి, సమ్మక్క సారాలక్క లాంటి వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్లను వరంగల్ మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం పై సబితా ఇంద్రారెడ్డి సీరియస్‌గా స్పందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆడబిడ్డల పరువు తీసింది. తెలంగాణ రాష్ట్రమే కాదు, భారత దేశ మహిళల పరువును ప్రపంచం ముందు తీసిన సంఘటన ఇది. వీర వీరవనితలు రాణి రుద్రమదేవి, సమ్మక్క - సారలమ్మలు పుట్టిన నేలపైనే ఈ ఘోర అవమానం జరగడం చాలా బాధాకరం. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం, తుడిపించడం దుర్మార్గమైన,అవమానకరమైన,అత్యంత హీనమైన చర్య.. యావత్ మహిళ లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి అని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, తమ కాళ్ళ మీద తాము నిలబడేలా చేసి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్ళు కడిగించటం ద్వారా ఏ సంకేతాలు ఇస్తున్నారు. ఒకవైపు రాష్ట్రంలోని మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తుంటే, మరోవైపు విదేశీ అందగత్తెలకు తమ కాళ్లు కడిగి, టవల్‌తో తుడిపించడం దేనికి సంకేతం ఇస్తుంది అని ఆమె ప్రశ్నించారు.

గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిషన్ భగీరథతో మహిళల నీటి కష్టాలు తీరిస్తే, నేడు



బిందెలా కష్టాలు తెచ్చి పాత రోజులు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. కానీ ఆడబిడ్డల గౌరవాన్ని తగ్గించిన ఏ ఒక్కరు కూడా బాగుపడినట్టు చరిత్రలో లేదు. అదేవిధంగా మహిళల ఉసురు తగిలి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా పతనం అవ్వటం ఖాయం అని ఎమ్మెల్యే సబిత హెచ్చరించారు.


సంపుటి: 01 | సంచిక: 58 | హైదరాబాద్ | శుక్రవారం | 16-05-2025 | పేజీలు: 04 | వెల 2/-

## లక్షల్లో వసూలు చేసి, బోర్డు తిప్పేసిన..
# ఐటీ కంపెనీ

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ బోర్డు తిప్పేసిన ఐటీ కం పెనీ..

బాధితుల వద్ద నుంచి రూ. 2 లక్షలకు పైగా వసూలు..

మోసపోయామంటూ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..




2

## రూ.8 వేల కోట్లు బకాయిలపై
## బండి సంజయ్ ఆగ్రహం

ప్రభుత్వ నిర్లక్ష్యంతో కళాశాలలు మూతపడుతున్నాయ్

విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రభుత్వం



2

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి
## తన తప్పు ఒప్పుకోవాలి



2

## యాదాద్రి, పోచంపల్లి సందర్శించిన అందాల భామలు

ఇకత్ చీరలు చూసి మురిసిపోయిన సుందరీమణులు



2

## అందాల రాశులా..? ధాన్యపు రాశులా..? రేవంత్ సర్కారు ప్రాధాన్యత ఏంటి..?



2

## జూన్ 2న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం..

పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత



2

## పుష్కర స్నానంతో
# మహా పుణ్యం

రూ.200 కోట్లతో కాళేశ్వరం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి

ప్రకృతి ఆశీర్వాదంగా గోదావరి నది

గోదావరి పుష్కరాల వరకు మాస్టర్ ప్లాన్ అమలు చేస్తా..



2

## అందాల భామలపై నీళ్లు పోస్తే కాళ్లు కడిగినట్టేనా?

బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఫైర్



2

## సోనియాగాంధీకి బీఆర్ఎస్ మహిళా నేతలు లేఖ

రేవంత్ సర్కార్ తెలంగాణ మహిళలను అవమానించారని లేఖ



4

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు.

ప్రభుత్వం తరపున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించింది. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుంది. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచె గచ్చిబౌలి వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలి. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలి. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు. కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమే. సెలవు దినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనే. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగింది. కంచె గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందే. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.



# రూ.8 వేల కోట్లు బకాయిలపై బండి సంజయ్ ఆగ్రహం

- ప్రభుత్వ నిర్లక్ష్యంతో కళాశాలలు మూతపడుతున్నాయ్
- విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రభుత్వం

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

తెలంగాణలో ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల అంశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు.

అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టుకుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

# జూన్ 2న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం..

**పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన యువ కవుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి ప్రకటించింది. తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరగనున్న ఈ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణ జీవనశైలి విశిష్టతను చాటి చెప్పడంతో పాటు యువతలో సాహితీ స్పృహను, చైతన్యాన్ని పెంపొందించడానికి ఈ యువ కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తాత్వికతను, చరిత్రక నేపథ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని, సౌభ్రాతృత్వాన్ని, సహనశీలతను, సమగ్రతను, సమాజంలో ఉండే సమిష్టితత్వాన్ని ప్రతిబింబించేలా యువ కవులు తమ కలాలకు పదును పెట్టాలని కవిత పిలుపునిచ్చారు.

పాల్గొన దలచిన కవులు, కవయిత్రులు 35 ఏళ్ల లోపువారు అయి ఉండాలి. తెలుగు, హిందీ ఇంగ్లీష్, ఉర్దూలలో కవితలు వినిపించవచ్చు. నమోదు చేయించుకోవడానికి కవులు తమ వివరాలతో ఈ నెల 26లోపు kavitha.telangana@gmail.comకు మెయిల్ చేయాలి.

కవులు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ చరిత్రను, పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ నేల మీద అనేక గొప్ప కవులు, కవయిత్రులు తమ రచనల ద్వారా సామాజంలో చైతన్యాన్ని రగిలించారని, ఆ పరంపరను కొనసాగించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. గోల్కొండ కవుల సంచిక ద్వారా సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ రచయితలు, కవులు, కవయిత్రుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారని, ఆ స్ఫూర్తితో తాము ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు.

అయితే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాహిత్యానికి కనీస గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు.దాశరథి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అలాగే, జానపదానికి గౌరవం దక్కడం కోసం జీవితాంతం కృషి చేసిన బిరుదురాజు శత జయంతి కు రాష్ట్ర ప్రభుత్వం కనీస గౌరవం ఇవ్వలేదని, గొప్ప కవులు, కళాకారులు సమాజానికి చేసిన సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో కవులు కాంచనపల్లి, వనపట్ల సుబ్బయ్య, ఘనపురం దేవేందర్, జాగృతి నాయకులు నవీన్ ఆచారి, శ్రీధర్ రావు, మనోజ్ గౌడ్, లలిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# అందాల రాశులా..? ధాన్యపు రాశులా..? రేవంత్ సర్కారు ప్రాధాన్యత ఏంటి..?

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కారు ప్రాధాన్యత ధాన్యపు రాశులా..? లేకపోతే అందాల రాశులా అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం రోజు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణలో అందాల పోటీ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్నారన్న ఆయన... పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వారం రోజులపాటు నిర్వహించిన ఈ మొబిలిటీ వీక్ ఫార్ములా ఈ రేస్‌పై కాంగ్రెస్ పార్టీ విషం చిమ్మిందన్నారు. ఫార్ములా ఈ రేస్ జరగడానికి వారం రోజుల ముందే రూ. 40 కోట్ల ఖర్చుతో వేల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది, అప్పటి మంత్రి కేటీఆర్‌దని తెలిపారు. కానీ.. కేటీఆర్‌కు, గత ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న దురుద్దేశంతో ఫార్ములా రేసు మళ్లీ రాష్ట్రానికి రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుందని మండిపడ్డారు.

కానీ ఇదే కాంగ్రెస్ ఇప్పుడు ప్రభుత్వంలోకి వచ్చాక రూ. 200 కోట్లు ఖర్చుపెట్టి అందాల పోటీలు నిర్వహిస్తునిదని వీటి ద్వారా ఇప్పటివరకు ఒక్క రూపాయి అయినా పెట్టుబడి వచ్చాయా సతీష్ రెడ్డి ప్రశ్నించారు. ఒక్క రూపాయి పెట్టుబడి కూడా తీసుకురాకుండా లక్ష రూపాయలకు ప్లేటు చొప్పున భోజనం అందాల భామలకు వడ్డిస్తూ తెలంగాణ ప్రజల విలువైన సొమ్మును వృధా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గుజరాత్‌లో ట్రంప్ వచ్చినప్పుడు అడ్డుగోడలు కట్టినట్టు ఇప్పుడు వీధి వ్యాపారులను తొలగించి వారి జీవితాన్ని రోడ్డుపాలు చేసి పిల్లల భామలను రామప్ప తీసుకెళ్లారని అన్నారు. ఇప్పుడు రూ.200 కోట్లు ఎవరికి కావాలి ..? ఫార్మర్‌కి కావాలా..? ఫ్యాషన్‌కి కావాలా..? ఇబ్బందులు పడుతున్న రైతులకు కావాలా..? సర్కారు ప్రాధాన్యత ఏంటి అని ప్రశ్నించారు. అకాల వర్షాలతో కల్లాల్లో పంటలు దెబ్బతిని వరదలో వడ్లు కొట్టుకపోతుంటే ఆడబిడ్డలు కన్నీళ్లు పెడుతున్నా.. ఏ ఒక్క మంత్రి కూడా అటువైపు కన్నెత్తి చేసిన పాపాలు పోవడం లేదన్నారు. ములుగు జిల్లాలో 200 ఎకరాల్లో పంట నీటిపాలై రైతులు ఏడుస్తూ ఉంటే స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క రైతులను పరామర్శించకుండా అందాల పోటీల పేరుతో వారితో తిరుగుతూ జల్సాలు చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఆదిలాబాద్ జిల్లాలో మిషన్ భగీరథ పనిచేయక తాగునీటి కోసం మహిళలు కిలోమీటర్ల దూరం నడుస్తున్నారని...వారిని పట్టించుకునే తీరిక..వారి కోసం డబ్బులు ఖర్చు పెట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఓవైపు రైతులు ఆడబిడ్డ లేడుస్తుంటే వారిని పట్టించుకోకుండా అందగత్తెలను బస్సుల్లో తిప్పుకుంటూ వారికి డిన్నర్ ఇస్తూ జల్సాలు చేస్తున్నారని ఆరోపించారు. అదే రూ. 200 కోట్లు ఖర్చు పెడితే ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేసేదో ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని అన్నారు. తెలంగాణ సొమ్ము ఎవరికోసమో ప్రజలు ఆలోచించాలని వై సతీష్ రెడ్డి కోరారు.

# యాదాద్రి, పోచంపల్లి సందర్శించిన అందాల భామలు

## ఇకత్ చీరలు చూసి మురిసిపోయిన సుందరీమణులు

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

మిస్ వరల్డ్ పోటీదారులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని, పోచంపల్లి చేనేత పరిశ్రమను సందర్శించారు. స్థానిక ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇకత్ చీరలను పరిచయం చేశారు. అంతేకాకుండా తయారీ విధానాన్ని కూడా పరిశీలించి.. అనంతరం స్వయంగా చీరలను నేసి సంతోషపడ్డారు.

సాంస్కృతిక వారసత్వం. ఇక్కత్ చీరల నేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది. అలాంటి భూదాన్ పోచంపల్లి గ్రామ చేనేత పార్క్‌ను ఈసారి అంతర్జాతీయ సుందరీమణుల మన్ననలు పొందింది. ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు ఈ గ్రామాన్ని సందర్శించి.. స్థానిక సంస్కృతి, కళలు, మ్యూజిక్‌తో మమేకమయ్యారు. సిందూరం, సంగీతం, చేతి నేతల మధ్య కళాత్మకమైన ఈ సందర్శనం అతిథుల హృదయాలను రంజింపజేసింది.

గ్రామ చేనేత పార్క్ ప్రవేశద్వారం దగ్గరే స్థానికులు సంప్రదాయ దుస్తుల్లో అందాల భామలకు స్వాగతం పలికారు. సిందూరం నుదుట దిద్ది.. పువ్వుల మాలలు అందించారు. పోచంపల్లికి హృదయపూర్వక స్వాగతం అంటూ అందగత్తెలకు హృదయాలను హత్తుకునేలా ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్క్ మ్యూజియంలోని స్టాల్‌లను సందర్శించారు.

ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులో పరిశీలించిన అతిథులు.. నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకత కంటెస్టెంట్ల మనసును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అలాగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి కరేబియన్ దేశాలకు చెందిన 9 మంది సుందరీమణులు వచ్చారు. ఆలయ గెస్ట్ హౌస్ దగ్గర అధికారులు ఘన స్వాగతం పలికారు. గెస్ట్ హౌస్ నుంచి బ్యాటరీ వాహనాల్లో ఆలయ మాడ వీధుల్లో విహరించారు.

# అందాల భామలపై నీళ్లు పోస్తే కాళ్లు కడిగినట్టేనా?

**బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఫైర్**

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):



తెలంగాణ మహిళలతో అందాల భామల కాళ్లు కడిగిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి ఇది తీవ్ర అవమానకరమని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మిస్ వరల్డ్ పోటీదారులు ములుగు, రామప్ప దేవాలయ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయంలోకి వెళ్లే ముందు అందాల భామలు కాళ్లు కడుక్కుని వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళలు నీళ్లు పోయడం వివాదాస్పదమైంది.తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి సీతక్క స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో అందాల భామల హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కావాలనే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ఇవాంక ట్రంప్ హైదరాబాద్ వచ్చినప్పుడు ఆమె వెంట తిరిగిన నాయకుడు ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గిరిజన సంప్రదాయంలో గుడిలోకి వెళ్లే ముందు కాళ్లు కడుగుకొని వెళ్లడం సంప్రదాయం.. అదే అక్కడ పాటించారన్నారు. ఆ సమయంలో ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ అమ్మాయి.. కాళ్లకు నీళ్లు పోసిందని.. దాన్ని పట్టుకుని నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వేళ తెలంగాణ ప్రభుత్వం కాళ్లు కడిగిస్తే.. అందరి కాళ్లు కడిగించాలి కదా? కానీ అక్కడ అలా జరగలేదన్నారు. అయినా దాన్ని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? అని బీఆర్ఎస్ నేతలపై ఫైరయ్యారు.

కవితమ్మ కాళ్ల దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్లు మొక్కించుకోవడం మీదుహంకారం కాదా? ఈ తీరు నచ్చకే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారని పేర్కొన్నారు.అసలు తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా? తెలంగాణ పేరునే మీ పార్టీ పేరులో నుంచి తీసేశారు కదా? అని ప్రశ్నించారు. ఈ మధ్య సబితా ఇంద్రారెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని.. ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసన్నారు. వాస్తవాలు మాట్లాడాలని.. అబద్ధాలు కాదని హితవు పలికారు. ఇప్పటికైనా అబద్ధాలకు అంబాసిడర్‌గా సబితమ్మ మారొద్దన్నారు. అధికారం పోయాక ప్రజల ఆత్మగౌరవం గుర్తొచ్చిందా? అంటూ మంత్రి నిలదీశారు.

# పుష్కర స్నానంతో మహా పుణ్యం

- రూ.200 కోట్లతో కాళేశ్వరం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి
- ప్రకృతి ఆశీర్వాదంగా గోదావరి నది
- గోదావరి పుష్కరాల వరకు మాస్టర్ ప్లాన్ అమలు చేస్తా..

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

పుష్కరాల లో పుణ్య స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు (గురువారం) సరస్వతి పుష్కరాలకు 4.12 నిమిషాలకు కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు.

జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేరిన 17 అడుగుల ఏక శిలా సరస్వతి మాతా విగ్రహాన్ని ఆవిష్కరించి సరస్వతి ఘాట్ ను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శుభానందదేవిని, ప్రౌఢ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సరస్వతి ఘాట్ లో పుష్కరాలపై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా హయంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

రాష్ట్రంలో అయినా, దేశంలో అయిన నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని, మంథని నియోజకవర్గానికి పెద్ద చరిత్ర ఉన్నదని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆద్యుడు పివి నరసింహారావు మంథని వాసి అన్నారు.

ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ, తదుపరి శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. శ్రీపాద రావు సభను ఎంతో హుందాగా నడిపించారని తెలిపారు. రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టు బడులను పెట్టించడం, ప్రైవేట్ రంగంలో వేల కోట్ల పెట్టు బడులను తేవడం రాష్ట్రం అభివృద్ధిలో శ్రీధర్ బాబు కృషి చాలా గొప్పదని అన్నారు.

మంథని నియోజక వర్గ అభివృద్ధికి.నిరంతరం కష్ట పడే శ్రీధర్ బాబును ప్రజలే కాపాడు కోవాలన్నారు. ఆయన సేవలు రాష్ట్రం యావత్తు అవసరమని, ఆయన నియోజకవర్గ అభివృద్ధి కి తక్కువ సమయం కేటాయింపు చేసి రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించాలని తెలిపారు.

శ్రీధర్ బాబు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేయాలని మంత్రి కోరారని, కానీ రూ.100 కోట్లు కావాలని అడిగారని తాను రూ.200.కోట్లు ఇస్తానని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలోనే కాళేశ్వరాన్ని గొప్పగా అభివృద్ధి చేయాడానికి వంద కాదు, రెండు వందల కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను, సమ్మక్క సారాలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గ్రీన్ ఛానల్ లో నిధులు విడుదల చేస్తా అన్నారు.

మంథని నియోజక వర్గం ప్రజలు అదృష్టంగా గర్వంగా ఫీలయ్యే నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని, తప్పకుండా మంథని నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఇతర శాఖల అధికారులను అభినందించారు.



# లక్షల్లో వసూలు చేసి, బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ..

- ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ..
- బాధితుల వద్ద నుంచి రూ. 2 లక్షలకు పైగా వసూలు..
- మోసపోయామంటూ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

మన సమాజంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటే ఓ మోజు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటేనే ఊళ్లలో, బంధువుల్లో గౌరవం. చివరకు వివాహం సంబంధాల్లో కూడా ఐటీ ఎంప్లాయ్ అంటేనే ముద్దు. ఇలాంటి పరిస్థితుల్లో, యువత ఐటీ జాబ్ సంపాదించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ కొడుకు హైదరాబాద్, బెంగళూర్ లేదా వీలైతే విదేశాల్లో ఐటీ జాబ్ చేయాలనే కలలు కంటున్నారు. ఈ ఆశల్ని కొందరు మోసగాళ్లు క్యాష్ చేసుకుంటున్నారు. ఉద్యోగాల పేరిట చాలా ఫేక్ ఐటీ కంపెనీలు ఉద్యోగం ఆశిస్తున్న వారి నుంచి లక్షల్లో దండుకుని బోర్డు తిప్పేస్తున్నాయి.

తాజాగా, మరోసారి ఇలాంటి సంఘటనే హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. గచ్చిబౌలిలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. తమ వద్ద ట్రైనింగ్ తీసుకున్న వారికి జాబ్స్ ఇప్పిస్తామని ప్యూరోపెల్ క్రియేషన్ అండ్ ఐటీ సొల్యూషన్స్ అనే కంపెనీ పలువురిని మోసం చేసింది. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగాలు ఉంటాయని చెబుతూ, చాలా మంది వద్ద నుంచి విడతల వారీగా రూ. 2 లక్షలకు పైగా వసూలు చేసింది. జాబ్స్ లేకపోవడంతో గచ్చిబౌలిలోని ఆఫీస్‌కి వెళ్లగా, అక్కడ బోర్డు లేకపోవడంతో తాము మోసపోయినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో సుమారు 200 మంది మోసపోయారు. తమ వద్ద నుంచి లక్షల్లో డబ్బు వసూలు చేశారని బాధితులు లబోదిబోమంటున్నారు. బాధితులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# సోనియాగాంధీకి బీఆర్ఎస్ మహిళా నేతలు లేఖ

**రేవంత్ సర్కార్ తెలంగాణ మహిళలను అవమానించారని లేఖ**

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):




కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి బీఆర్ఎస్ మహిళా నేతలు లేఖ రాశారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మి లేఖ రాశారు. తెలంగాణ ఆడబిడ్డలతో విదేశీ మహిళల కాళ్లు కడిగించిన సంఘటనలు రాష్ట్ర మహిళల ఆత్మ గౌరవాన్ని అవమానించే విధంగా ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. ఆత్మగౌరవంతో సాధించుకున్న తెలంగాణను బానిసత్వం వైపు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తోందని తెలిపారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అడుగడుగునా మోసం చేస్తోందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే తన తీరు మార్చుకోవాలని లేఖలో స్పష్టం చేశారు. విదేశీ మహిళలకు కాళ్లు కడిగించిన ఘటన తీవ్రమైన దుమారానికి, వివాదానికి దారితీస్తోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు, తల్లులకు, అక్కాచెల్లెళ్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర మహిళలు కాంగ్రెస్ పార్టీపై తిరగబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

బుధవారం మిస్ వరల్డ్ పోటీదారులు ములుగు, రామప్ప దేవాలయ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయంలోకి వెళ్లే ముందు అందాల భామలు కాళ్లు కడుక్కుని వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళలు నీళ్లు పోయడం వివాదాస్పదమైంది. తెలంగాణ మహిళలతో అందాల భామల కాళ్లు కడిగిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి ఇది తీవ్ర అవమానకరమని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా బీఆర్ఎస్ మహిళా నేతలు.. సోనియాగాంధీకి లేఖ రాశారు.

ఈ వ్యవహారంపై మంత్రి సీతక్క స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో అందాల భామల హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కావాలనే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.




# ఉచిత కంటి వైద్య శిబిరం



**సిద్దిపేట పవర్**

బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రివారి సౌజన్యంతో కొమురవెల్లి మండలం లో ని గ్రామాల ప్రజల కోరిక మేరకు రెండవ ఉచిత కంటి వైద్య శిబిరంఈఆదివారం(18/05/2025) రోజున కొమురవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడును. ఈ శిబిరం నందు ఉచితంగా కంటి పరీక్షలు చేసి కంటిశుక్లం ఉన్న వారికి ఉచితంగా సర్జరీ చేయబడును. ఇందులో సెలక్ట్ అయినవారిని వెంటనే సంస్థ వారి బస్సులలో తీసుకెళ్తారు. మీరు వచ్చేటపుడు ఆదార్ కార్డు జీరాక్స్, మీ ఫోన్ నంబర్, రోజు వాడే మందు గోలీలు తెచ్చుకోగలరు. తలంటు స్నానం చేసి రాగలరు. ఈ విషయాన్ని కొమురవెల్లి మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు మరియు మిత్రులందరికి తెలియచేయగలరు ముఖ్య గమనిక : మొదటి విడత లో కంటి ఆపరేషన్స్ చేసుకున్నవారికి మరొకసారి వైద్యుల పర్యవేక్షణలో కంటి వైద్య పరీక్ష చేయబడును గమనించగలరు.

# సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.

సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా నునిగని రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను ఇచ్చినందుకు నాతోటి రన్నర్స్ కు ధన్యవాదాలు తెలుపుతున్నాను సిద్దిపేటను ఆరోగ్య సిద్దిపేట గా మార్చడానికి కంకణం కట్టుకుని రన్నింగ్ కమ్యూనిటీని మరింత పెంచేందుకు శ్రాయశక్తుల కృషి చేస్తాను వచ్చే మూడవ సిద్దిపేట హాఫ్ మారథాన్ మీ అందరి సహకారంతో గతంలో కంటే పెద్ద ఎత్తున నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు కాబట్టి మా యొక్క నూతన కమిటీ మరింత బాధ్యతతో యువతను డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఫిజికల్ యాక్టివిటీ మరియు రన్నింగ్ వైపు కచ్చితంగా నడిచే విదంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా బాపురెడ్డి, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ , వైస్ ప్రెసిడెంట్ నర్సింలు, కోశాధికారి రమేష్, శ్రావణ్ రెడ్డి,జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, నరసింహారెడ్డి, జగదీష్, అశోక్, లింగారెడ్డి, వీరన్న, శ్రీనివాస్, వేణు, గోపాల్, సురేష్,విజయ్,పండరి పాల్గొన్నారు



# ఎల్సీవేర్ ఇంటర్నేషనల్ జర్నల్లో ప్రచురితమైన డాక్టర్ బండి శ్రీకాంత్ పరిశోధన

**బ్రెస్ట్ క్యాన్సర్ పై జరిపిన పరిశోధనకు గాను ప్రముఖ జర్నల్లో ప్రచురణ**

**సిద్దిపేట :**

సిద్దిపేట మండలం రావురుకుల గ్రామానికి చెందిన డాక్టర్ బండి శ్రీకాంత్ బ్రెస్ట్ క్యాన్సర్ పై చేసిన పరిశోధన గాను ప్రముఖ ఇంటర్నేషనల్ సైన్స్ జర్నల్ ఎల్సీవేర్ లో ప్రచురితమైంది, రోజు రోజుకు సమాజంలో పెరుగుతున్న క్యాన్సర్ ను పరిశోధనాంశంగా ఎంచుకొని రీసర్చ్ గావించాడు, నేటి సమాజంలో స్త్రీలలో తరచుగా వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్ కు కారణమైన క్యాన్సర్ సెల్స్ ను నిర్మూలించేందుకు కావలసిన డ్రగ్స్ పై పరిశోధన జరిపాడు. సెనర్జిటిక్ ఇండ్యూస్మెంట్ ఆఫ్ ప్రోగ్రామ్ సెల్ డెత్ ఇన్ బ్రెస్ట్ క్యాన్సర్ సెల్ లైన్ అండ్ మైక్రోబియల్ గ్రోత్ ఇన్హిబిషన్ బై మిథైల్ సెల్యూలోస్ బ్లెండెడ్ పాలిమెట్రిక్ నానో ఫైబర్ మాట్స్ త్రో కంట్రోల్ డ్రగ్ రిలీజ్ అంశంపై పరిశోధన గావించాడు, తన పరిశోధన గాను ప్రముఖ ఎల్సీవేర్ జర్నల్ నుంచి యాక్సెప్టెన్సీ వచ్చింది ఎల్సీవేర్ జర్నల్ కు చెందిన ఇంటర్నేషనల్ జనరల్ ఆఫ్ బయోలాజికల్ మాక్రోమాలిక్యుల్స్ లో తన పరిశోధన పత్రం ప్రచురితమైంది ప్రపంచంలోనే ప్రముఖ సైంటిస్టులు తమ పరిశోధన పత్రాలను ఎల్సీవేర్ జర్నల్లో ప్రచురిస్తారు ప్రపంచంలోనే అతి ముఖ్యమైన ఈ సైన్స్ జర్నల్ లో శ్రీకాంత్ పరిశోధన ప్రచురితమైనందుకు ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ సీనియర్ ప్రొఫెసర్ మాధవి యూనివర్సిటీ అధ్యాపకులు మిత్రులు గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలియజేశారు.



# ఉన్నత చదువులు చదివితే
# మంచి హోదా దక్కుతుంది





- ఎంపీ మాధవనేని రఘునందన్ రావు
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**సిద్దిపేట పవర్ గజ్వేల్ టౌన్ :**

చదువు లేకపోతే సమాజంలో ఇబ్బందులు ఎదురుకోవలని .. ఉన్నత చదువులు చవితే సమాజంలో మంచి గుర్తింపు హోదా దక్కుతుందనీ చదువుతోనే మహా రాష్ట్రలోని మారుమూల గ్రామం నుండి గవాయ్ ప్రధాన న్యాయమూర్తి స్థానానికి ఎదిగారని రఘునందన్ రావు తెలిపారు. ములుగు మండలం బస్వాపూర్ లో నూతనంగా ఆవిష్కరించిన డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మందకృష్ణ మాదిగ గాయకుడు ఏపూరి సోమన్న తో కలిసి వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ దేశంలో మత వ్యవస్థ తగ్గింది కానీ కుల వ్యవస్థ అలానే కొనగగుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. రాముని దేవాలయానికి వెళ్ళే వారు అందరూ హిందువులే కానీ గ్రామంలో నేటికి మాదిగ వారి పల్లె మాల వారి పల్లె గానే పిలవబడుతున్నారనీ అన్నారు.అంటూ మత,కుల తారతమ్యతను ఆయన తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ అంటే మాదిగ హక్కుల కోసంమే కాదని ఆరోగ్య శ్రీ, పెన్షన్లు వాటి పథకాలు ఆవిష్కారం చేసేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి కులమతలకు సంబంధం లేకుండా అని వర్గాలకు అందేలా శ్రమించిన గొప్ప శక్తి అని కృష్ణ మాదిగ కొనియాడారు.



# సిద్దిపేట జిల్లా దిశ బోర్డు మెంబర్ సభ్యుడిగా సుంకోజి ప్రవీణ్ కుమార్ నియామకం

**దుబ్బాక సిద్దిపేట పవర్ మే 15 న్యూస్**



జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) దుబ్బాక మున్సిపాలిటీ పరిధికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సుంకోజు ప్రవీణ్ కుమార్ గారు సభ్యునిగా నామినేట్ అవడం ఆయన రాజకీయ జీవితంలో మరొక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ఈ కమిటీలో సభ్యునిగా ఆయన నియామకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, జిల్లా పార్లమెంట్ సభ్యుడు శ్రీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ నెల 16వ తేదీన సిద్దిపేటలో నిర్వహించనున్న దిశ విస్తృత స్థాయి సమావేశానికి ఆయనకు అధికారిక ఆహ్వానం అందగా, తొలిసారి ఆయన ఈ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సుంకోజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. సామాజిక సేవ భావనతో నా ప్రయాణం ప్రారంభమై, రాజకీయ కార్యకర్తగా గ్రామీణ ప్రజల గొంతుకను అధికార యంత్రాంగానికి వినిపించే పర్యవేక్షణలో భాగమైన ఈ కమిటీకి ఎంపిక కావడం గర్వంగా ఉంది అని తెలిపారు.

ఎంపీ రఘునందన్ రావు గారు ఉపాధ్యాయుడిగా, జర్నలిస్ట్, న్యాయవాది, శాసనసభ్యుడు, ఇప్పుడు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా సేవలో నిలబడ్డ అత్యంత మేధావి, అటువంటి నేత నేతృత్వంలోని బృందంలో పనిచేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసి నన్ను విశ్వసించిన వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ప్రజల సమస్యలపై సున్నితంగా స్పందించి, అధికారులతో సమన్వయం చేసి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను తీసుకుంటున్నాను అని అన్నారు. జిల్లాలో పట్టణాలు కొంత అభివృద్ధి దిశగా సాగుతున్నా, అనేక మున్సిపాలిటీ, గ్రామాలు చాలా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నాయి. నా శ్రద్ధ అంతా గ్రామీణ ప్రాంతాలపైనే ఉంటుంది. ప్రజల వాణిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎంపీ రఘునందన్ రావు గారి సహకారంతో కేంద్ర పథకాలను మరింత సమర్థవంతంగా అమలుపరుస్తాం చివరిగా, తన రాజకీయ ప్రస్థానంలో ముందుకు నడిపించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, మండలజిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు .....

# మండల కేంద్రంలో కాలేజీ ఏర్పాటు కొరకు దీక్ష

**కొమురవెల్లి, సిద్దిపేట పవర్, (మే 15)** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, మరియు సంక్షేమ హాస్టల్ ఏర్పాటు కొరకు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు..ఈ సదర్భంగా మాజీ ఎస్ ఎఫ్ ఐ నాయకులు దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ కొమురవెల్లి మండలం ఏర్పాటు అయి చాలా సంవత్సరాలు గడిచిన, ఇంత వరకు కాలేజీ, సంక్షేమ హాస్టల్ లు లేకపోవడం దురదృష్టకరమన్నారు..కొమురవెల్లి మండల విద్యార్థులు ఇతర మండలాలకు వెళ్లి చదువుకుంటున్నారని తెలిపారు..ప్రభుత్వం వెంటనే స్పందించి కొమురవెల్లి మండలంలో కాలేజీ, సంక్షేమ హాస్టల్ ను ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వాన్ని దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు..




# సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాసం ఎంపికకు సంబంధం లేదు.

**సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ఎర్రబోలు రాజా రెడ్డి ...**

**సిద్దిపేట పవర్**



సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజా రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడమే కాక, యువతకు ప్రభుత్వం తరపున ఏమాత్రం లబ్ది చేకూరలేదని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో యువత స్వయం ఉపాధితో కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో యువతకు స్వయం ఉపాధి కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని కొంతమంది దుష్ట శక్తులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చాం. ప్రతిపక్షాలు రాజకీయాల కోసం యువత జీవితాలతో ఆడుకోవద్దు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా మరియు వేగంగా జరుగుతుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారిగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుంది. అభ్యర్థులు ధైర్యంగా ఉండండి తప్పుడు ప్రచారాలను నమ్మకండని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభయాత్ర

**సిద్దిపేట పవర్**

సిద్దిపేట జిల్లా ఇందిరమ్మ కాలనీ యువసేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శోభయాత్ర నిర్వహించారు హనుమాన్ మాలధారణ చేసిన స్వాములు పురవీధుల్లో హనుమాన్ విగ్రహంతో శోభాయాత్రను భక్తి శ్రద్ధలతో ఇందిరమ్మ కాలనీ నుండి రేణుక ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకొని స్వాములకు పాలు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ పాల్గొని ర్యాలీని విజయవంతగ జై జై హనుమాన్ జై జై హనుమాన్ స్వాములతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. దీంతో భజన, పాటలతో ఊరేగింపులో పాల్గొన్నారు. హనుమాన్ నామస్మరణ తో పుర వీధులు మార్మోగాయి. కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.





# తప్పిపోయిన పాపను కన్న తండ్రికి అప్పగించిన సిద్దిపేట టూ టౌన్ పోలీసులు

**సిద్దిపేట పవర్** వాట్సాప్ గ్రూప్ లో సర్కులేట్ అయిన సమాచారాన్ని వారి దగ్గర బంధువులు చూసి పాప టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉందని చెప్పగానే పాప తండ్రి దినేష్, రాష్ట్రం బీహార్ ప్రస్తుత నివాసం మారుతీ నగర్ సిద్దిపేట పట్టణం, టు టౌన్ పోలీస్ స్టేషన్కు రాగానే పూర్తి వివరాలు కనుక్కొని విచారణ అనంతరం పాప పేరు పూజను తన తండ్రికి అప్పగించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మరియు సిబ్బంది





## ఆయిల్ ఫెడ్ అధికారులు రైతులకు ఆయిల్ ఫామ్ లో మెరుగైన సాగు పద్ధతిపై అవగాహన

**సిద్దిపేట పవర్ చేర్యాల 15మే** చేర్యాల మండలం ముస్త్యాల రైతువవేదిక లో ఉద్యాన, వ్యవసాయ, ఆయిల్ ఫెడ్ అధికారులు రైతులకి ఆయిల్ పామ్ లో మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేర్యాల మండలము లో 600 ఎకరాల్లో పంట పండిస్తున్నారు. ఇప్పటికే కొంత మంది రైతులు కాపు కోత తీసుకోవడం ప్రారంభించారు.ఆయిల్ ఫెడ్ ఏరియా ఆఫీసర్, శంకర్ గారు మాట్లాడుతూ రైతు సోదరులు ఆయిల్ పామ్ పంట మన మండలంలో వస్తదా, రాదా,అని అపోహ ఉండకూడదు, రెండున్నర అంగుళాల నీటి లభ్యత కలిగిన రైతును ఐదు ఎకరాల వరకు ఆల్పాం సాగు చేయొచ్చు అని తెలియజేశారు. చిన్న సన్నకారు రైతులు కూడా ఆయిల్ పామ్ వేసి ,అంతర పంటలగా కూరగాయలు, బొప్పాయి అరటి వేరే పూల మొక్కలు నీడను ఆశ్రయించే మొక్కలను పెంచి అధిక దిగుబడి పొందవచ్చు మరియు గొర్రెల పెంపకాలు, డైరీ ఏర్పాటు చేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. మండల ఉద్యాన అధికారిని కె కౌసల్య గారు మాట్లాడుతూ మొక్క సబ్సిడీ, డ్రిప్ సబ్సిడీ వివరాలు క్లుప్తంగా వివరించారు. రైతులకి కూరగాయలు మరియు పండ్ల తోటల్లో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వ్యవసాయ అధికారి పి బొగేశ్వర్ నేల సంరక్షణ, సిఫారసు మేరకు యూరియా వాడకం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, రవళి , రేఖ, శ్రావ్య మరియు రైతులు పాల్గొన్నారు .

## బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో... మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నాయకులు




### గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్
### రైతుల సమస్యల పైన మార్కెట్ సెక్రెటరీకి వినతి పత్రం అందజేత
### రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే:15**

గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎత్తుచూపుతూ మార్కెట్ సెక్రటరీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండలు మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుండి వాతావరణ శాఖ భారీ వర్షాలు ఉన్నాయని సూచనలు మార్కెట్ యార్డ్ పాలకవర్గానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ నుండి కూడా ఎలాంటి ముందస్తుగా రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైన గజ్వేల్ మార్కెట్ యార్డ్ యాజమాన్యం అని చెప్పారు. మార్కెట్ యార్డులో జల్లి మిషన్లు నాలుగు ఉంటే రెండు మాత్రమే నడుస్తున్నాయి మిగతా రెండు బ్రేక్ డౌన్ లో ఉన్నాయి ఆ రెండింటి కూడా ఎలక్ట్రికల్ ప్లక్స్ చెడిపోవడం వల్ల రైతులు జల్లి పట్టడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులకు గన్ని బ్యాగు అందించడంలో ట్రక్ షీట్స్ రైతులకు కల్పించాల్సిన ఫెసిలిటీ కూడా నామ మాత్రంగానే ఉన్నాయి మార్కెట్ యార్డ్ లో ధాన్యం త్వరితగతిన షిప్పింగ్ చేసి రైతుల వద్ద కల్లాలలో ఉన్నటువంటి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతుల పక్షాన మేము డిమాండ్ చేశారు. గురువారం ఉదయం ఐదు గంటలకు భారీ వర్షం కారణంగా రైతుల ధాన్యం తడిసి ముద్దయింది తడిసిన ధాన్యాన్ని కూడా ఆంక్షలు లేకుండా మొత్తం కొనుగోలు చేయాలని అదేవిధంగా రైతుకు క్వింటాలకు 500 బోనస్ గా చెల్లించాలని తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్,సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ చెప్యాలా వెంకట్ రెడ్డి ,ఓబిసి మోర్చ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు నాయనీ సందీప్, మధ్దూరి నరసింహ, మైసా విజయ్, బార్ అరవింద్, పట్టణ కార్యదర్శి కొనే రాజశేఖర్ రెడ్డి, ముదిరాజ్ నాగు, గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి రామ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కుంకుమ రాణి, భక్త మాల స్వరాజ్యలక్ష్మి, ఓబిసి మోర్చా గజ్వేల్ పట్టణ అధ్యక్షులు, దువ్వల రాజు, కార్యదర్శి కేశ బోయిన రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.







# సిద్దిపేట కోమటి చెరువుపై నిర్వహించిన తెప్పోత్సవ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు.

- **మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్**
- **జై భవాని మహారాజ్ కి జై..**
- **రామ లక్ష్మణ్ జానకి జై బోలో హనుమాన్ కి...**





విజయవాడ కృష్ణా నదిపై జరిగే తెప్పోత్సవం మన తెలంగాణ రాష్ట్రంలో ఆరు సంవత్సరాలుగా మన సిద్దిపేటలో జరుపుకోవడం ఎంతో ఆశీర్వాదంగా భావిస్తున్నాను. శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామి గారి ఆశీస్సులతో ఈ తెప్పోత్సవం ఆరు సంవత్సరాలుగా సిద్ధిపేటలో ఘనంగా నిర్వహించుకుంటున్నాం.

**హనుమాన్ దీక్షకు పెట్టింది పేరు మన సిద్దిపేట.**

భారతదేశంలో హనుమాన్ మాల ఎక్కువ వేసుకునేది మన సిద్ధిపేటలోనే. హనుమాన్ దీక్షకు బిక్ష కార్యక్రమం ఎక్కడ మొదలైంది అంటే అది మన సిద్దిపేటలోనే. ఈ దీక్ష మొట్టమొదట మన సిద్ధిపేటలో ప్రారంభించారు.

సిద్దిపేట దార్మిక కార్యక్రమాలకు పెట్టింది పేరు. అమర్నాథ్ కేదార్నాథ్లో అన్నదాన సేవలు నిర్వహిస్తున్నది మన సిద్దిపేటనే. ధార్మిక కార్యక్రమం ఏదైనా సరే సిద్దిపేట ముందుంటుంది. ఎక్కడైతే హనుమంతుని పూజ జరుగుతుందో, ఎక్కడైతే హనుమాన్ చాలీసా పఠణం జరుగుతుందో అక్కడ భక్తితో ఆ ప్రాంత ప్రజలకు హనుమంతుడు కొండంత ధైర్యాన్ని ఇస్తాడు. వారి కోరికలను తీరుస్తాడు.

తెలంగాణలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు. దేవుళ్ళకే సహాయం చేసిన అంజన్న మనుషులకి సహాయం చేయరా.. సీతమ్మ వారి జాడ కనుక్కొని శ్రీ రాములవారికి సేవ చేసినాడు మన అంజన్న. సీతమ్మను లంకలో ఉంటే సీతమ్మను కాపాడడానికి లంకను దహనం చేశారు. లక్ష్మణుని కోసం సంజీవని ఇవ్వడానికి పర్వతాన్ని తీసుకొచ్చాడు. రావణుడు లంకలో శనీశ్వరుని బంధిస్తే విడిపించింది మన అంజన్నని. ప్రతిరోజు మన జీవితంలో ఆంజనేయుడు పూజా కార్యక్రమం నిర్వహించుకుని హనుమాన్ చాలీసా పఠించాలి.

**దుర్గాప్రసాద్ స్వామీజీ గారికి మన సిద్దిపేట అంటే ఎంతో అభిమానం.**

ఈ సంవత్సరం సిద్దిపేటకు వచ్చి ఒకరోజులో మాల వారి చేతిలో మీదుగా వేసుకునే అవకాశాన్ని కల్పించారు. మళ్లీ మన తెలంగాణకు మంచి భవిష్యత్తు రావాలి. ఇక్కడ ప్రజలు ఆయుర్ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలి. మన భారతదేశం ప్రపంచ దేశంలో అత్యంత శక్తివంతంగా దేశంగా ఎదగాలి అని హనుమంతుని ప్రార్థిస్తున్నాను. దేశం మన రాష్ట్రం వికసిల్లాలని కోరుతూ మరోసారి ఈ కార్యక్రమాన్ని ఇంత బ్రహ్మాండంగా నిర్వహించిన దుర్గాప్రసాద్ స్వామీజీ గారికి కృతజ్ఞతలు.



## కలెక్టర్ ను కలిసిన గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి.

ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి మన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీనియర్ జర్నలిస్టులకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ మే 15 న్యూస్** దుబ్బాక సీనియర్ జర్నలిస్టు కత్తెర నవీన్ కుమార్ గురువారం జన్మదినం సందర్భంగా పలువురు జర్నలిస్టులు రాజకీయ నాయకులు జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తోటి జర్నలిస్టులు కోరారు.



# మా సమస్యలు పరిష్కరించండి

### తొగుట మండలం నుండి ఐదు గ్రామాల తొలగింపు
### మున్సిపాలిటీలో విలీనం కానీ వైనం
### గ్రామ కార్యదర్శులను రిలీవ్ చేసిన జిల్లా అధికారులు
### ప్రత్యేక అధికారులు ఉన్నా పైసలు వచ్చే దారి లేదు
### జీతాలు రాక పంచాయతీ కార్మికులు, తీరని గ్రామస్తుల కష్టాలు
### ఆవేదన వ్యక్తం చేసిన వేముల గట్టు గ్రామస్తులు



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే:15**

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలకు అడ్రస్ కూడా ఇప్పటివరకు అధికారులు చెప్పడం లేదని, సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న మాకు దిక్కవరం అంటూ మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన వేముల గట్టు గ్రామ ప్రజలు ఆయన వ్యక్తం చేశారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని వేముల గట్టులో గ్రామ ప్రజలు, పారిశుద్ధ కార్మికులు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మల్లన్న సాగర్ లో ముంపుకు గురైన వేముల గట్టు, ఏటిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, బ్రాహ్మణ బంజరుపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలను తొగుట మండలం నుండి ప్రభుత్వం తొలగించినట్లు అధికారులు వెల్లడించారని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ను తమ గ్రామాల గురించి అడగగా, తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పారన్నారు. అటు తొగుట మండలం నుంచి తొలగించబడి, ఇటు మునిసిపల్ లో విలీనం కాకపోగా ముంపు గ్రామాల అడ్రస్ ప్రశ్నార్థకంగా మారింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సేవలను అందించడానికి ఇప్పటివరకు విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులను సైతం జిల్లా అధికారులు అక్కడి నుండి వేరే ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేశారు. ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు పేరుకు మాత్రమే ఉన్న వారి ద్వారా ఎలాంటి నిధులు మంజూరు కానీ పనులు కానీ జరగడంలేదని గ్రామస్తులు వాపోయారు. పునరావాస గ్రామాలలో ప్రజల జనన మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేయడానికి అధికారులు ఎవరూ లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు తదితర సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఐదు నెలల నుండి జీతాలు రాక ద్వాక్రా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ ను అడిగిన మంత్రి సంతకం చేస్తే గాని జీతాలు రావటం కరాకండిగా చెప్పేశారని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు రాకపోవడంతో కుటుంబ భారం మోయలేకపోతున్నామని రోజు గడవడానికి కూడా ఇబ్బందిగా ఉంది. అప్పులు చేయాల్సి వస్తుందని కార్మికుల వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా మంత్రి ఈ విషయంలో కల్పించుకొని మాకు వెంటనే జీతాలు చెల్లించేలా చూడాలని కోరారు. అలాగే గ్రామాలలో పెండింగ్ ఉన్న ప్లాట్లు, ప్యాకేజీలు వెంటనే ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని, కొన్ని ప్లాట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేసినా భూములు మాత్రం అప్పగించడం లేదని వెంటనే అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్లాట్లు రాని వారంతా గజ్వేల్ పట్టణ పేదల కోసం కేటాయించిన డబుల్ బెడ్ రూంలో ఉండడంతో అక్కడి లబ్ధిదారులకు పునరావాసులకు నిత్యం గొడవలు జరుగుతున్నాయని, పునరావాసుల ప్యాకేజీలు అందిస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఒంటరి మహిళలు, 65 సంవత్సరాలకు పైబడి ఉన్న వృద్ధులకు కూడా ప్యాకేజీలు ఇవ్వాలని కోర్టు ఆదేశించినా గతంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో వాటిని నిలిపివేశారని, వెంటనే వాటిని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో స్మశాన వాటికలు లేకపోవడంతో దహన సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మాపూర్ కనకయ్య, నాయకులు కోట బిక్షపతి, పురుషోత్తం రెడ్డి మాల్ పటేల్, జహంగీర్, దాతర్పల్లి నర్సింలు, సిద్దిపేట ఎల్లం, పెద్ది బాలకిషన్, కనకా గౌడ్, దొడ్ల చందు, పోతుగంటి శీను, గణపురం నరసింహులు, వంజరి నాగరాజు , యాదయ్య, తల మీద మల్లేశం, నీరుడి యాదగిరి, వడ్ల కనక చారి, పారిశుధ్య కార్మికులు జడల రమేష్, బండమీది గంగవ్వ, కనకయ్య, గౌరీ నరసింహులు, దేవిని నరసింహులు, నాగని రాజయ్య, ఎర్రవల్లి, ఎడిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, బ్రాహ్మణ బంజరుపల్లి, లక్ష్మాపూర్ తదితర గ్రామాల